ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నాన్ లేఅవుట్ ప్లాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

కంఠేశ్వర్, ఆగస్టు 21 : భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ మకరంద్‌తో కలిసి బోర్గాం(పీ) శివారులో నాన్‌లేఅవుట్ ప్లాట్లను బుధవారం పరిశీలించారు. మొబైల్‌యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ తీరును కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఘన్‌పూర్‌లో అదనపు కలెక్టర్ పర్యటన

ఘన్‌పూర్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అంకిత్

డిచ్‌పల్లి/ ఆర్మూర్ టౌన్, ఆగస్టు 21 : డిచ్‌పల్లి మండలంలోని ఘన్‌పూర్, ఆర్మూర్ పట్టణంలో అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్ బుధవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు. ధర్మారం గ్రామంలో డీపీవో చక్రవర్తి తరుణ్‌కుమార్ పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులతోపాటు ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించారు.

భద్రాచల ముత్యాల తలంబ్రాల పంపిణీ

సుభాష్‌నగర్, ఆగస్టు 21 : నగరంలోని కోటగల్లీ హనుమాన్ ఆలయంలో భద్రాచల సీతారామచంద్రస్వామి కల్యాణ ముత్యాల తలంబ్రాలను బుధవారం పంపిణీ చేశారు. శ్రీరామ కోటి భక్త సమాజం ధార్మిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామ కోటి రామరాజు మాట్లాడుతూ.. సీతారాముల కల్యాణానికి గోటితో వడ్లు ఒలిచి తలంబ్రాలుగా తయారుచేసి పంపిన ఇందూరు మహిళలకు వందకిలోల ముత్యాల తలంబ్రాలను అందజేసినట్లు తెలిపారు.

'ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి'

కోటగిరిలో ధర్నా చేస్తున్న మాల మహానాడు నాయకులు

చందూర్‌లో నిరసన తెలుపుతున్న మాల ఉపకులాల సంఘసభ్యులు

జిల్లా కేంద్రంలో నిరసన తెలుపుతున్న మాల సంఘసభ్యులు

- మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ప్రశాంతం
- జిల్లావ్యాప్తంగా నిరసనలు

కోటగిరి/ చందూర్/ రుద్రూర్/కంఠేశ్వర్/ బోధన్/ భీమ్‌గల్/ ఆర్మూర్‌టైన్/ రెంజల్/ నవీపేట, ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన భారత్ బంద్ జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా నిరసనలు కొనసాగాయి.

కోటగిరిలోమాల మహానాడు మండల అధ్యక్షుడు మిర్జాపూర్ చిన్న సాయన్న ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. తహసీల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లి వినతిపత్రాన్ని అందజేశారు. చందూర్ మండల కేంద్రంలో మాల ఉపకులాల సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ర్యాలీ, మోస్రాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. రుద్రూర్ మండల కేంద్రంలో పలు వ్యాపార సముదాయాలను మాలమహానాడు నాయకులు బంద్ చేయించారు. బలవంతంగా బంద్ చేయించొద్దని సీఐ జయేశ్‌రెడ్డి, ఏఎస్సై రాజు సూచించారు.

జిల్లాకేంద్రంలో మాల మహానాడు నాయకులు పులి జైపాల్, నాంది వినయ్, నీలగిరి రాజు, బంగారు సాయిలు, అనంత్, సక్కి విజయ్, నీరడి లక్ష్మణ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార సముదాయాలను బంద్ చేయించారు. దళిత సంఘం నాయకులు పూలాంగ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. బోధన్‌లో దుకాణాలు, విద్యాసంస్థలు మూసి ఉంచారు. మాల మహానాడు నాయకులు ర్యాలీ నిర్వహించారు. మాల మహానాడు నాయకులు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు సింగాడే పాండు, నీరడి రవికుమార్, వాగ్మారే సూర్యకాంత్, డిస్కో సాయిలు, సంజీవ్, నవీన్, మచ్కూరి గంగాధర్, ఇందూర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు. మాల మహానాడు నాయకులను బుధవారం ఉదయం బోధన్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లయ్య మాట్లాడుతూ.. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా తాము శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్నామని అన్నారు. పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి నీరడి ఈశ్వర్, నాయకులు కారం స్వామి, పల్లాటి యాదగిరి, మచ్కూర్ దేవేందర్ తదితరులు ఉన్నారు. భీమ్‌గల్‌లో మాల సంక్షేమ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. నాయకులు సోమిడి దేవదాస్, పర్స రత్నయ్య, పర్స అనంత్‌రావు, కునే రమేశ్, మేకల శ్రీనివాస్, బట్టు అనిల్, నందు, దౌడి సురేశ్, బీమా రవీందర్ పాల్గొన్నారు. నవీపేటలో మాల మహానాడు నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ నారాయణకు వినతి పత్రాన్ని అందజేశారు. మాల మహానాడు నాయకులు సంగెం శ్రీనివాస్, నీరడి బుచ్చన్న, గౌరు రాజు, బత్తూర్ సాయిలు తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. రెంజల్‌లో మాల మహానాడు జిల్లా నాయకుడు జక్కుల సంతోష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తాడ్‌బిలోలి తదితర గ్రామాల్లో పార్టీలకు అతీతంగా రాస్తారోకో చేపట్టారు. రెంజల్‌లో జిల్లా నాయకుడు సంతోష్, అనంత్‌రావు, రవీంద్రబాబు, సాయిలును పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఆర్మూర్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు ఆందోళన చేపట్టారు. ఎస్సీ వర్గీకరణ చేపడితే పోరాటం చేస్తామని హెచ్చరించారు.

బోధన్‌లో మాల మహానాడు నాయకుల ర్యాలీ..

నవీపేటలో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

ఆర్మూర్‌లో ..

పలువురు ఎస్సైల బదిలీలు

వినాయక్‌నగర్, ఆగస్టు 21 : జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో పది మంది ఎస్సైల బదిలీ అయినట్లు సీపీ కల్మేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్మూర్ ఎస్సై ఎం.గంగాధర్ నిజామాబాద్ 5వ టౌన్‌కు, కె.వెంకట్‌రావు నిజామాబాద్ 5వ టౌన్ నుంచి 6వ టౌన్ ఎస్‌హెచ్‌వోగా, బోధన్ రూరల్ ఎస్‌హెచ్‌వో ఎం.రాజశేఖర్ మాక్లూర్ ఎస్‌హెచ్‌వోగా, బోధన్ ఎస్సై జె.మశ్చేందర్ బోధన్ రూరల్ ఎస్‌హెచ్‌వోగా, నిజామాబాద్ 1వ టౌన్ ఎస్సై విక్రమ్ మోర్తాడ్ ఎస్‌హెచ్‌వోగా బదిలీ అయినట్లు తెలిపారు. పి.సాయన్న సీఎస్‌బీ నిజామాబాద్ నుంచి రుద్రూర్ ఎస్‌హెచ్‌వోగా, కె.పాండేరావు వీఆర్ నిజామాబాద్ నుంచి నిజామాబాద్ 1వ టౌన్ ఎస్సైగా, టి. గోవింద్ అలాటెడ్ నిజామాబాద్ వెయిటింగ్ పోస్టింగ్ నుంచి ఆర్మూర్ ఎస్సైగా, ఎస్సై వై.ఇంద్రకరణ్‌రెడ్డి ధర్మపురి నుంచి ఆర్మూర్ ఎస్సై –2గా, జి.గంగాధర్ ఎస్సై –2 ఆర్మూర్ నుంచి నిజామాబాద్ వీఆర్‌కు బదిలీ అయినట్లు వివరించారు.

రుణమాఫీ కాని రైతులు దరఖాస్తులు అందజేయాలి

డిచ్‌పల్లి/ కోటగిరి, ఆగస్టు 21 : రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దని ఆర్డీవో రాజేంద్రకుమార్ అన్నారు. డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్, యానంపల్లి, మెంట్రాజ్‌పల్లి రైతువేదికల్లో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులకు ఆయన హాజరై మాట్లాడారు. మాఫీ కాని రైతులు దరఖాస్తులను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకర్, ఏవో సుధామాధురి, మల్లేశ్, ఏఈవోలు ఉన్నారు. కోటగిరి రైతువేదికలో రుణమాఫీ కానీ రైతులకు తహసీల్దార్ గంగాధర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు, కోటగిరి ఎస్సై సందీప్, ఏఈవోలు గౌస్, ఆస్మా, ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో వైద్య సేవలు అందడం లేదు..

శక్కర్‌నగర్, ఆగస్టు 21: ప్రభుత్వ దవాఖానలో వైద్యసేవలు అందడం లేదని, రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బుధవారం ప్రగతిశీల మహిళా సంఘం బోధన్ పట్టణ కమిటీ నాయకులు దవాఖాన ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. పట్టణ కమిటీ అధ్యక్షురాలు నాగమణి మాట్లాడుతూ.. అన్ని రకాల వ్యాధులకు ఒకే రకమైన మందులు ఇస్తున్నారన్నారు. వార్డులో బెడ్లు ఖాళీ లేక వరండాలో వైద్యం చేస్తున్నారని, ఒక్కో బెడ్‌పై ఇరువురు పేషెంట్లను ఉంచుతున్నారని అన్నారు. అనంతరం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు.

రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉన్నది

కంఠేశ్వర్, ఆగస్టు 21 : రెండు లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి మండలానికి నోడల్ అధికారిని నియమించామని, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న నిందితుడి అరెస్ట్

వినాయక్‌నగర్, ఆగస్టు 21 : గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ నాయక్, సీఐ వెంకటేశ్ ఆధ్వర్యంలో నగరంలో దాడులు నిర్వహించారు. ఖిల్లా ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న షేక్ అస్లాంను పట్టుకొని, అతడి నుంచి 260 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అస్లాంపై ఇప్పటికే మూడు గంజాయి కేసులు ఉన్నట్లు సీఐ వెల్లడించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై నర్సింహాచారి, సిబ్బంది భూమన్న, ఆశన్న, శ్రీను, ప్రసాద్, రాజన్న, అవినాష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

వినాయక్‌నగర్, ఆగస్టు 21 : రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. రూరల్ ఎస్సై మహ్మద్ ఆరిఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేట్‌కు చెందిన నర్సాగౌడ్ (65) ద్విచక్రవాహనంపై ఈతచెట్ల వద్దకు వెళ్తుండగా ఎదురుగా అతివేగంగా వచ్చిన మరో బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన నర్సాగౌడ్ ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిజామాబాద్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించిన వడ్డి హరికుమార్‌ను న్యాయవాదులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ లా ఆఫీసర్లు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌గౌడ్, చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్‌కుమార్ సుబేదార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉదయకృష్ణ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ప్రమోద్, శుభం తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

– వినాయక్‌నగర్, ఆగస్టు 21

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad agreed to accord Loan to Borrower: **Sriram Dattathri** S/o Sriram Dharmaiah Age 56 Yrs, Occ:Business, R/o H.No.1-61, Janakampet (V) Yedapally (M) Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Sriram Rupa** (Co-Borrower / Property holder). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property..Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Open Plot No.96 lies in Survey No.817 of Nizamabad shivar Mandal and Nizamabad district, situated in Ward No.3, Block No.3 at Gayathri Nagar, Nizamabad admeasuring 200-00 Sq.Yds or 167.22 Sq.Mtrs within the limits of Municipal Corporation, Nizamabad under the jurisdiction of Regn.Sub Dist Nizamabad and Regn.Dist Nizamabad.

Bounded by: North: 25'-0" wide road South : Plot No.98, East : Plot No.97, West : Plot No.95

Sd/- R.JAGADISHWER RAO, Advocate H.No: 6-2-67,Subhash nagar, Nizamabad,Cell:9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Mukkapati Madhu Sudhan** S/o Mukkapati Venkateshwarlu, Aged 40 Yrs, Occ: Business, R/o H.No.2-35/A/1 , Dharmaram (B) Village, Dichpally (M), Nizamabad (Dist) (Borrower / Property holder)mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed tocreate first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may putforth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the Existing Tin shed Roofed House with Open Place, bearing G.P.No.2-35/1, vide Assessment No.297 situated at Dharmaram (B) Village H/o Bardipur Village,Dichpally (M), Nizamabad (Dist) within the limits of Gram Panchayat Dharmaram (B) Village, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad [Subject matter of the Regd .Sale Deed Document No.4664/2023, Dtd.26.05.2023 SRO Nizamabad Rural].

Bounded by: North : 10'-0" wide common land then House of Ravindranath,**South** : Open place of M.Subba Rao,**East** : Open place of M.Subba Rao & Open place of M.Punna Rao,**West** : Tin shed house of Vendor sold Mukkapati Naveen Kumar

Sd/- R.JAGADISHWER RAO, Advocate H.No: 6-2-67,Subhash nagar, Nizamabad,

ఆర్టీసీ బస్సులో బంగారం, నగదు చోరీ

నవీపేట, ఆగస్టు 21 : రాఖీ పండుగలో భాగంగా తోడబుట్టిన సోదరులకు రాఖీ కట్టాడానికి వచ్చి, నవీపేట నుంచి ఆర్టీసీ బస్సులో మహిళ నుంచి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మహిళ బ్యాగులో నుంచి మూడు తులాల బంగారు హారంతోపాటు రూ.10 వేల నగదు చోరీ చేశారు. బాధితురాలు అనుసూయ తెలిపిన వివరాల ప్రకారం.. మెట్‌పల్లికి చెందిన అనసూయ నవీపేటలోని తన సోదరులు కొండ అశోక్, కొండ ప్రవీణ్‌కు ఈ నెల 19 న రాఖీ కట్టేందుకు వచ్చింది. రాఖీ కట్టి ఆర్టీసీ బస్సులో తిరిగివెళ్తుండగా ఆమె బ్యాగులో నుంచి చోరీ చేశారు. ఆధార్‌కార్డును కండక్టర్‌కు చూపించేందుకు బ్యాగులో చూడగా బంగారం, నగదు కనిపించలేదు. సదరు మహిళ జానకంపేట్ బస్టాండ్ వద్ద దిగి, తన సోదరులకు విషయం చెప్పింది. లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందలేదని పోలీసులు పేర్కొన్నారు.

'అల్లకొండ ఊరు ఉద్భవం - ఐదు ఆలయాలకు ప్రసిద్ధి' పుస్తకావిష్కరణ

డిచ్‌పల్లి, ఆగస్టు 21 : బాల్కొండకు చెందిన బీఆర్.నర్సింగ్ రావు రచించిన 'అల్లకొండ ఊరు ఉద్భవం – ఐదు ఆలయాలకు ప్రసిద్ధి' చరిత్ర పుస్తకాన్ని టీయూలో రిజిస్ట్రార్ యాదగిరి బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. అపూర్వ చరిత్ర గల కట్టడాల రక్షణ, పునఃనిర్మాణాలు చేయాల్సిన అవసరముందన్నారు. భావితరాలకు పూర్వకట్టడాల గొప్పదనాన్ని తెలిపేలా పుస్తకాన్ని రచించిన నర్సింగ్‌రావును రిజిస్ట్రార్ అభినందించారు. అల్లకొండ (బాల్కొండ)లో కట్టడాల గురించి పుస్తక రచయిత వివరించారు.

విద్యార్థులకు షూ పంపిణీ

జక్రాన్‌పల్లి, ఆగస్టు 21 : మండలంలోని తొర్లికొండ జడ్పీహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థులు వేల్పుల రమేశ్, కాటిపల్లి వకీల్ గంగారెడ్డి, కనక రాజేశ్ షూలను బుధవారం పంపిణీ చేశారు. సుమారు రూ.40 వేలు విలువ చేసే 198 జతల బూట్లను విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. దాతలను ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, డాక్టర్ నర్సింహ, గంగాధర్, గంగామోహన్ పాల్గొన్నారు.

అంకాపూర్ లాలన వృద్ధాశ్రమంలో బుధవారం ప్రముఖ సమాజ సేవకుడు పైపుల రాజారెడ్డి ద్వాదశ దినకర్మ నిర్వహించారు. బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– ఆర్మూర్‌టౌన్, ఆగస్టు 21

కరపత్రాల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు21: రైతు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యుడు ప్రభాకర్ బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 24న నిర్వహించే చలో ఆర్మూర్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు దేగాం యాదగౌడ్, దేవారాం, శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలి

నవీపేట, ఆగస్టు 21: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఏఐకేఎస్ నాయకులు తహసీల్దార్ నారాయణకు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు దేవేందర్‌సింగ్, సలహాదారుడు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు, ఏర్గట్లలో మాట్లాడుతున్న పార్టీ నాయకులు

రైతులకు న్యాయం జరిగే వరకూ బీఆర్ఎస్ పోరాటం

భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న నాయకులు

మోర్తాడ్/ఏర్గట్ల/భీమ్‌గల్, ఆగస్టు21: రుణమాఫీ విషయంలో రైతులకు న్యాయం జరిగే వరకూ బీఆర్ఎస్ రైతుల పక్షాన పోరాటం చేస్తూ అండగా నిలుస్తుందని ఆపార్టీ మోర్తాడ్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా, పార్టీ నాయకుడు పర్స దేవన్న అన్నారు. మోర్తాడ్‌లోని పార్టీ కార్యాలయం వద్ద బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈనెల 15 వరకు రూ.2లక్షలు రుణ మాఫీ చేస్తామని చెప్పి 30 శాతం మందిరైతులకే మాఫీ చేశారని మండిపడ్డారు. మిగతా రైతులందరికీ చేయాలని, లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ శివలింగు శ్రీనివాస్, నాయకులు సత్యనారాయణ, తీగెల సుభాష్, శ్రీనివాస్, సందీప్, యూసుఫ్, ఏనుగు రాజేశ్వర్, చిన్నారెడ్డి, ఆనంద్, శాస్త్రి, భూమారెడ్డి, దేవన్న, రాజేందర్, నవీన్, రోహిత్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్లలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజాపూర్ణానందం, మాజీ ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఏర్గట్ల మండలంలోని అన్ని గ్రామాల్లో 4264 మంది రైతులు ఉండగా 997 మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందని అన్నారు. సమావేశంలో తాళ్లరాంపూర్ సొసైటీ చైర్మన్ పెద్దకాపు శ్రీనివాస్ రెడ్డి, ఏర్గట్ల సొసైటీ వైస్ చైర్మన్ సింగసారం గంగారాం, జిల్లా రైతు నాయకుడు లింగరెడ్డి, మాజీ సర్పంచులు పత్తిరెడ్డి ప్రకాశ్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, గంగారాం, పార్టీ మండల నాయకులు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, బద్దం ప్రభాకర్, రాదరాపు సహదేవ్, దేవుడు నర్సయ్య, మాస్ గంగాధర్, నర్సారెడ్డి, లోలపు అశోక్‌రెడ్డి, పాల్గొన్నారు. భీమ్‌గల్‌లో పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. రైతు సహకార సంఘం చైర్మన్ శివసారి నర్సయ్య, వైస్ చైర్మన్ శోభన్, డైరెక్టర్లు గంగస్వామి, లింబాద్రి, గంగాధర్, రైతు లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'రైతు ధర్నాలు'

డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

డిచ్‌పల్లి/భీమ్‌గల్/బోధన్, ఆగస్టు 21: రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలనే డిమాండ్‌లో డిచ్‌పల్లి తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట గురువారం రైతు ధర్నా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నల్లవెల్లి సాయిలు తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు శక్కరికొండ కృష్ణ, దాసరి లక్ష్మీనర్సయ్య నీరడి పద్మారావు, అంజయ్య, నడ్పన్న, నయీం, ప్రమోద్, ఒడ్డెం నర్సయ్య పాల్గొన్నారు.

భీమ్‌గల్ మండల కేంద్రంలో రైతు ధర్నా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి రైతులతో కలిసి ధర్నాలో పాల్గొనున్నారని తెలిపారు. బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ ఆధ్వర్యంలో 'రైతు ధర్నా' నిర్వహించనున్నట్లు డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ తెలిపారు.

'ప్రసవాల సంఖ్య పెంచాలి'

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు21: పట్టణంలోని ఆర్మూర్ ఏరియా దవాఖానను డీఎంహెచ్‌వో రాజశ్రీ బుధవారం తనిఖీ చేశారు. దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలని, రోగులకు నాణ్యమైన చికిత్స అందించాలన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఆమె వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, వైద్యులు అమృతా రామ్‌రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

జిల్లాకేంద్రంలో నిరసన తెలుపుతున్న పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ నాయకులు

ఖలీల్‌వాడి/ ఆర్మూర్‌టౌన్/బాల్కొండ, ఆగస్టు 21 : కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, సుప్రీంకోర్టు జడ్జితో న్యాయవిచారణ చేయించాలని బుధవారం పలు సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని ధర్నాచౌక్‌లో పీడీఎస్‌యూ, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో, ఆర్మూర్‌లో ప్రగతిశీల జిల్లా అధ్యక్షురాలు గోదావరి ఆధ్వర్యంలో నిందితుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. బాల్కొండలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయ్‌కర్తన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **పారిశుద్ధ్య పనుల పరిశీలన -** కంఠేశ్వర్, ఆగస్టు 21 : నగరంలోని 39వ డివిజన్‌లో నగరపాలక కమిషనర్ మకరంద్ బుధవారం పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, స్ట్రీట్ లైటింగ్, వనమహోత్సవం, కాలనీల్లోని సమస్యలు తదితర అంశాలపై తెలుసుకొని, సిబ్బందికి సూచించారు.
- **వాహనదారులకు అవగాహన -** పోతంగల్/ ఆర్మూర్‌టౌన్/ మాక్లూర్, ఆగస్టు 21 : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఏఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పోతంగల్ మండలంలోని బస్టాండ్ వద్ద ద్విచక్ర వాహనదారులకు బుధవారం అవగాహన కల్పించారు. ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్‌హెచ్‌వో రవి కుమార్ అవగాహన కల్పించారు. మాక్లూర్ మండలం మానిక్‌బండార్ చెక్క వద్ద ఏఎస్సై శ్రీనివాస్‌గౌడ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ వాహనదారులకు అవగాహన కల్పించారు.
- **వృద్ధాప్య వైద్యశిబిరం -** డిచ్‌పల్లి, ఆగస్టు 21 : మండల కేంద్రంలో వృద్ధాప్య వైద్యశిబిరాన్ని జిల్లా ఆయుష్ విభాగం ఇన్‌చార్జి డాక్టర్ నారాయణ ధన్వంతరి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వైద్యులు మాధవి, సుశాంత్‌రెడ్డి, సందీప్, ఆయుష్ డీపీఎం ఆనందరెడ్డి పాల్గొన్నారు.
- **పేకాటరాయుళ్ల అరెస్ట్ -** ధర్పల్లి/ సిరికొండ, ఆగస్టు 21 : ధర్పల్లి మండలంలోని మైలారం గ్రామశివారులో పేకాటస్థావరంపై దాడి పోలీసులు బుధవారం దాడి చేశారు. ఆరుగురు పేకాటరాయుళ్లను పట్టుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. సిరికొండ మండలంలోని న్యావనంది శివారులో పేకాడుతున్న 11 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై రామ్ తెలిపారు. వారి నుంచి రూ.31,500, 11 సెల్‌ఫోన్లు, 8 బైక్‌లను స్వాధీనం చేసుకున్నామని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.
- **క్రీడా వస్తువుల వితరణ-** మోర్తాడ్, ఆగస్టు21: కమ్మర్‌పల్లి మండలం కోనసముందర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త దయానంద్‌రెడ్డి రూ.50వేల విలువ గల క్రీడాసామగ్రిని వితరణ చేశారు. వీటిని గ్రామ కమిటీ సభ్యులు బుధవారం పాఠశాలకు అందజేశారని హెచ్ఎం మధుపాల్ తెలిపారు.
- **గాయపడిన కూలీ మృతి-** నవీపేట, ఆగస్టు 21: వ్యవసాయ పనుల్లో భాగంగా కేజ్‌వీల్ ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన ఓ కూలీ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఏఎస్సై యాదగిరిగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ధర్మారం గ్రామానికి చెందిన ఎడగొట్టి సాయిలు(50) 20 రోజుల క్రితం వరి నాట్లు వేసేందుకు పొలం పనులకు వెళ్లాడు. పొలంలో దమ్ము చేస్తున్న కేజ్‌వీల్ ట్రాక్టర్‌లో డీజిల్ పోస్తుండగా ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా నడపంతో సాయిలు గాయపడ్డాడు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.
- **చికిత్స పొందుతూ ఒకరు..** బోధన్ రూరల్, ఆగస్టు20: సాలూర మండలంలోని హున్సాకు చెందిన బస్వారాజ్ (24) చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. బస్వరాజ్ మతిస్థిమితం సరిగా లేక రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. కుటుంబసభ్యులు నిజామాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతు బుధవారం మృతి చెందాడు.
- **వాహనాలు సీజ్ -** ఏర్గట్ల, ఆగస్టు 21 : మండల కేంద్రంలో ఆర్మూర్ ఎంవీఐ వివేకానందరెడ్డి, ట్రాఫిక్ సీఐ రమేశ్, ఎస్సై పలు వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనలు పాటించని 12 వాహనాలను సీజ్ చేశారు.
- **పలకలు, నోట్ పుస్తకాలు పంపిణీ -** శక్కర్‌నగర్, ఆగస్టు 21: బోధన్‌లోని జలాల్ బుకారీ దర్గా ఉర్సు సందర్భంగా గాలిబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలను అబ్దుల్ ఖాదర్ జిలానీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సనాపటేల్ బుధవారం పంపిణీ చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I ,CHINTALA ANIL GOUD . R/o H.No:9-41,Mamidipally,Armoor, Nzb (D). Changed My Surname As **CHINTHALA ANIL GOUD S/o** CHINTHALA VENKAT RAMANA GOUD.

NTZ-340353

CHANGE OF NAME

★**I KYATAM RAJA REDDY.** R/o H.No: 1-100,Munipally,Jakranpally Nzb(D). I have Changed My Surname /Name As **KYATHAM RAJA REDDY .**

NTZ-340351

CHANGE OF NAME

★**I KYATAM PADMA.** R/o H.No: 1-100,Munipally,Jakranpally,Nzb(D). I have Changed My Surname/Name As **KYATHAM PADMA .**

NTZ-340351

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-325792

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.

ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

" పేరు మార్పిడి " ప్రకటన

4 లైన్లకు 250/-

ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

GST వర్తించును

సెల్ : 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మాక్లూర్ మండలంలోని మాదాపూర్ ఐఎంఎల్ డిపోలో అన్‌స్కిల్డ్ వర్కర్‌గా విధులు నిర్వహించిన భూదేవి ఉద్యోగ విరమణ పొందారు. ఆమెను ఉద్యోగులు, ఐఎంఎల్ మేనేజర్, ఎక్సైజ్ అధికారులు, కార్మికులు, సిబ్బంది బుధవారం సన్మానించారు.

– మాక్లూర్, ఆగస్టు21

తూతూ మంత్రంగా తనిఖీలు

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు21: పట్టణంలో బుధవారం పలు దుకాణాల్లో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజినీర్ పూర్ణమాళి తనిఖీలు నిర్వహించారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేశారు. పట్టణంలో పెద్ద ఎత్తున్న ప్లాస్టిక్ వకర్లు విక్రయించే ఏజెన్సీలు ఉన్నప్పటికీ వాటి వైపు కన్నెత్తి చూడలేదు. ఏజెన్సీల్లో నిల్వ ఉన్న వందల క్వింటాళ్ల ప్లాస్టిక్ కవర్లను ఎందుకు సీజ్ చేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఏజెన్సీల్లో ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసి జ్యూట్ బ్యాగులు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అటవీభూమిలో చెట్ల నరికివేత

సిరికొండ, ఆగస్టు 21 : సిరికొండ శివారులోని బొడ్డు మామిడి చెరువు సమీపంలో ఉన్న అటవీ భూమిలో చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారు. సమాచారం అందుకున్న డీఆర్వో గంగారాం.. సిబ్బందితో కలిసి అటవీ భూమిని చదును చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. నరికివేతకు గురైన చెట్ల వరాలను సేకరించారు.

రూ. కోట్లతో మెడికల్ ఏజెన్సీ నిర్వాహకుల పరారీ?

వినాయక్‌నగర్, ఆగస్టు 21 : జిల్లాకేంద్రంలోని మూడోటౌన్ పరిధిలో కొన్నేండ్లుగా ఓ మెడికల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న యజమానులు పెద్ద మొత్తంలో అప్పులు చేసి పరారైనట్లు తెలిసింది. మూడు రోజులుగా షాపు బంద్ ఉండడం, వారి ఫోన్‌లు స్విచ్ఛాఫ్ రావడం, ఇంటికి కూడా తాళం వేసి ఉండడంతో పరారీలో ఉన్నట్లు అనుమానిస్తున్నారు. నగరంలోని గాయత్రీనగర్ ప్రాంతంలో నివాసముండే ఓ మెడికల్ ఏజెన్సీ నిర్వాహకులు చిట్టి వ్యాపారులు, ఫైనాన్షియర్ల నుంచి పెద్ద మొత్తంలో అప్పు తీసుకున్నట్లు తెలిసింది. వారిపై నమ్మకంతో చాలామంది వ్యాపారులు లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చారు. వారి ఆచూకీ లేకపోవడంతో అప్పుఇచ్చిన వారు ఆందోళన చెందుతున్నారు. యాత్రలకు వెళ్లారా లేక అజ్ఞాతంలోకి వెళ్లారా అనే పుకార్లు కొనసాగుతున్నాయి. పలువురు వ్యాపారులకు టోకరా వేసి పరారైనట్లు మార్కెట్లో చర్చించుకుంటున్నారు. నగర సీఐ నరహరిని వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ఆలయానికి లక్ష విరాళం

నవీపేట, ఆగస్టు 21: నాళేశ్వర్ రాజరాజేశ్వర ఆలయ అభివృద్ధికి కమలాకర్‌రావు దేశ్‌ముఖ్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామ కమిటీ సభ్యులకు బుధవారం రూ.లక్ష విరాళం అందజేశారు. మాజీ సర్పంచ్ గుండేరావు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ పాల్గొన్నారు.

వాస్తవం తెలుసుకొని మాట్లాడాలి..

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు21: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్ బుధవారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుడు మార చంద్రమోహన్ తమ పార్టీ నాయకులను విమర్శించడం సరికాదన్నారు. అంకాపూర్‌లో ఎంత మంది రైతులు ఉంటే ఎందరికి రుణమాఫీ అయ్యిందో తెలుసుకొని మాట్లాడాలని హితవుపలికారు.

విద్యార్థులు ఒత్తిడికి లోను కావొద్దు

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు21: విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకావొద్దని జిల్లా నరాల, మానసిక వైద్య నిపుణుడు రవితేజ అన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు జాతీయ కీటక జనిత వ్యాధులు తదితర విషయాలపై అవగాహన కల్పించారు.